కాలమ్ దాటని కథ

# ఘన వైద్యుడు

డాక్టర్ మన్మధరావుకు వైద్యంలోకంటే మంచి మాటలు చెప్పటంలో ప్రతిభ ఎక్కువ.

అందుకే ప్రతిరోగికీ అవసరమున్నా, లేకపోయినా చక్కటి మాటలు తియ్యగా చెప్పి, రోజూ తన దగ్గర మందుకు వచ్చేట్టు చేసుకునేవాడు. వీలైతే పెద్దగా ఖర్చుకొదని ఆపరేషన్లు చేసేవాడు. జబ్బు నయం కాకపోతే, అది నయం కాకపోవటానికి కొత్తగా వచ్చిన కాంప్లికేషన్లు కారణమనేవాడు. తనే వైద్యం చేసి వుండకపోతే రోగి ఎప్పుడో పరలోక ప్రయాణం చేసి వుండేవాడనేవాడు. తనకున్న రోగ నిర్ణయ ప్రతిభ ప్రపంచంలోనే ఎవరికీ వుండదనేవాడు. ఓసారి ప్లిమత్ కారులో ఓ కంపెనీ మేనేజరు మన్మధరావు దగ్గరకు వైద్యానికి వచ్చి—



"ఏం తిన్నా అరగటం లేదు డాక్టర్! కొద్ది దూరం నడిస్తే ఆయాసంతో రొప్పు వస్తోంది!" అంటూ వాపోయాడు.

మన్మధరావు ఆ టెస్టు ఈ టెస్ట్ అని వెయ్యి రూపాయలు వదిలించి "మీరేం కంగారుపడకండి. మిమ్మల్ని ఏ యిబ్బందీ లేకుండా నడిపిస్తాగా" అన్నాడు వైద్యం మొదలుపెట్టి.

నెల రోజులు మందు తిన్నా రోగం తగ్గక మరింత ప్రకోపించింది. అయినా మన్మధరావు ఇంకా ఆ మందూ, ఈ మందూ ఇస్తూ ఖర్చు పెట్టిస్తూనే వున్నాడు.

రెండో నెల వచ్చేప్పటికి మేనేజరు ఓ రోజు నడిచి వచ్చి "డాక్టర్! మీ దయవల్ల ఇకనుంచి నడవగలుగుతున్నాను"అన్నాడు బాధగా.

"నే చెప్పాగదా! మిమ్మల్ని నడిపించి ఏ బాధా లేకుండా చేస్తానని" అన్నాడు.

"ఔను! ఇవ్వాళే నా ప్లిమత్ కారు అమ్మాను మీ బిల్లు చెల్లించటానికి" అన్నాడు.

—బీబీజాన్

పోలీసు వచ్చి నాటకం ఆడి తనని పట్టిస్తాడేమో అని గంగాబాయి కొత్తపిల్ల. కొత్త వాళ్ళు వచ్చినప్పుడు స్వయంగా తనే చెక్ చేస్తుంది. గంగాబాయి వీళ్ళ నాటకం నమ్మి వెళ్ళిపోయింది.

"ఆ పిశాచం ఇప్పటిదాకా తలుపు దగ్గరే వుంది. నా అంచనా కరెక్ట్-చూశావా? ఇపుడే వెళ్ళిపోతున్నది" జైరాజ్ తలుపు వేసి వచ్చి చెప్పాడు.

వందనాదేవికి ముందే తెలుసు కాబట్టి గోడకున్న రహస్య కంతకి దిండు అడ్డం పెట్టింది.

ఇంక యిరువురు తగ్గు స్వరంతోనే తాపీగా మాట్లాడటం మొదలుపెట్టారు. వందనాదేవి జరిగినదంతా చెప్పింది. జైరాజ్ తన ప్లాన్ చెప్పాడు.

"నేను చాలా భయపడ్డాను వందనా! మీ అక్క ఎక్కడుందో. ఏం బాధలు పడుతోందో? అయినా మీ అక్క విషయంలో కొద్దిపాటి ధైర్యముంది. ఆపదలో తెలివిగా మెలగగలదు. ప్రత్యర్థిని ఎదురుదెబ్బతీసే ఘటికురాలు. నీవలా కాదు. ఠయ్యన అరవటం. లేకపోతే పంపు తిప్పటం."

"ఏయ్!" అంది వందనాదేవి మధ్యలో చిరుకోపంతో చెయ్యి ఎత్తి.

"తమాషాలు తర్వాత-ముందు మనం తొందరపడాలి. నీ కోసం నేను, నా ఫ్రెండ్స్ ఇలాంటి కొంపలన్నీ గాలించాం. చివరికి ఈ యింట్లో నాకంటపడ్డావ్. ఇహ నా ఫ్రెండ్స్ వచ్చి రక్షించేదాకా మనం నాటకం ఆడాల్సిందే. తెల్లారి నువు వక పనిచెయ్. ఈ నాటకం చాలా జాగ్రత్తగా ఆడాలి సుమా? నిజంగా రేప్ జరిగినట్లు రూపం మార్చుకుని. అంటే...."

జైరాజ్ మాటలు పూర్తి కాకముందే బైట బూట్ల శబ్దం టకటక అయింది. ఎవరో పరిగెత్తుతున్న చప్పుడు. గందరగోళంలా మాటలు. వీళ్ళున్న తలుపుపైన దడదడ శబ్దం అయింది. "తలుపు తీయరా రాస్కెల్! తీస్తావా! తలుపులు విరగ్గొట్టమంటావా?" గర్జన వినిపించింది.

జైరాజ్ వెళ్ళి తలుపు తీశాడు.

వందనాదేవి భయంతో కంపించిపోతూ లేచి నుంచుంది.

బిలబిలమంటూ పోలీసులు గదిలోకి దూరారు. వందనాదేవిని,జైరాజ్‌ని బైటికి లాక్కొచ్చారు.

అప్పటికే ఇన్‌స్పెక్టర్ గంగాబాయిని, ఆ యింట్లోవున్న అందరినీ పట్టేశాడు. జైరాజ్ వందనాదేవిని అక్కడికి తీసుకు వచ్చారు.

"బాబ్బాబూ! ఇన్‌స్పెక్టరు బాబూ! ఇంత వరకూ ఏ ఇన్‌స్పెక్టరూ నా యింటి మీకి రైడ్ చేయలేదు. భారీగా లంచాలు పెట్టడం, కొత్త పిటల్లో రంజులుంటే మీకే ముందు అర్పించడం చేస్తున్నాను. కొత్తగా మీరు బదిలీ అయి వచ్చారని వార్త అందింది. మీ దర్శనానికి రేపు వద్దామనుకుంటుండగా మీరే...."

గంగాబాయి మాటలకు అడ్డుతగిలి "నోరు ముయ్యవే లండీకా! నీ లంచం ఎవడికి కావాలే? నీలాంటి దానిని పట్టేస్తే ప్రమోషన్ వస్తుంది. ప్రమోషన్ వస్తే అప్పుడు పెగ్ల లంచాలే పట్టొచ్చు."అంటూ ఇన్‌స్పెక్టర్ గంగాబాయి డొక్కలో లాఠీతో పొడిచి వందనాదేవిని చూశాడు

"ఎవరీ బుల్‌బుల్. సరుకు బెరుకుగా చూస్తున్నది-కొత్త పిట్టలాగుంది. ఏడుకొండలూ! దీన్ని మనింటికి చేర్చరా! అదే స్పెషల్ చోటుకి. కొంపతీసి ఇంటికి తీసికెళ్ళేవు" అన్నాడు పెదాలు నాలుకతో తడుపుకుంటూ.

వందనాదేవి జైరాజ్ చెయ్యి పట్టుకుంది

"ఇప్పుడు నేను కావాల్సి వచ్చానా! ఛీ....పో...." అని నెట్టి నేనేదో ఉపాయం చూస్తాలే నీకేం ఫరవాలేదన్నట్లు కనుసైగ చేశాడు.

ఇన్‌స్పెక్టర్‌వేపు తిరిగి "ఎస్సార్" అని వందనాదేవిని బలవంతాన లాక్కెళ్ళాడు హెడ్ కానిస్టేబుల్.

"సార్ నాదో మాట-రహస్యం"అంటూ గంగాబాయికి వినపడేటంత దూరం మాత్రమే తొలిగి, "ఈ షేక్ మామూలు మనిషని తలవకండి. కోట్లకధిపతిని. నా పరువు తీస్తే మినిష్టర్ దాకా పోయి మీ కథ తారుమారు చెయ్యగలను. నాకు సాయంచేస్తే యాభై వేలు వెంటనే యివ్వగలను. మా దేశం నుంచి ఇంకా డబ్బు తెప్పించి ఇస్తాను" అంటూ చెప్పాడు షేక్ వేషంలో వున్న జైరాజ్.

ఇన్‌స్పెక్టర్ ఆలోచించాడు.

"లాభం లేదు భాయ్! ప్రస్తుతం వీళ్ళతో పాటు మా వేన్‌లో ఎక్కి రావాల్సిందే. నీ సంగతి తర్వాత చూస్తాను. నీవు బాగా డబ్బున్న షేక్‌వి అవునో కాదో తెలుసుకోవాలి. అప్పుడు ఆలోచిస్తాను నీతో చేతులుకలిపే సంగతి. అందాకా కటకటాలు లెక్కించుకోక తప్పదు " అన్నాడు ఇన్‌స్పెక్టర్ జైరాజ్‌ని అనుమానంగా చూస్తూ.

కొద్దిసేపు తర్వాత ఆ యింటికి తాళాలు పడ్డాయి.

గంగాబాయితో సహా అందరినీ వేన్ ఎక్కించారు.

ముందు ఇన్‌స్పెక్టర్ జీపు. వెనుక పోలీసు వేను బయలుదేరాయి.

(సశేషం)